MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 294 | ఆదివారం 17 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# రెడ్ అలర్ట్

- ఒకవైపు భారీవర్షాలు.. మరో రెండు, మూడురోజులు ఇదే పరిస్థితి
- అల్పపీడనం ప్రభావంతో ఆదివారం రోజంతా భారీవర్షం
- వాయుగుండంగా మారనున్న అల్పపీడనం
- దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర మధ్య రేపు తీరం దాటే అవకాశం
- ఆ ప్రభావంతో రాష్ట్రంలో కొనసాగనున్న భారీవర్షాలు
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలకు రెడ్ అలర్ట్
- తూర్పుగోదావరి, అల్లూరి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచన
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ
- ఇప్పటికే వర్షాలకు మునిగిన పంటలు.. ఆందోళనలో రైతులు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కాకినాడ/విజయవాడ**

జిల్లాలో ఆదివారం భారీవర్షం కురుస్తూనే ఉంది. అల్పపీడన ప్రభావంతో తెల్లవారుజాము నుంచి ఏకధాటిగా వర్షం జిల్లావాసులను వణికించింది. కొన్నిరోజులుగా వేసవిని తలపించే వాతావరణంతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఆకాశానికి చిల్లుపడిందన్నట్టుగా కుండపోతగా ఆదివారం సాయంత్రం వరకు వాన పడుతూనే ఉండడం విశేషం. ఉదయం నుంచి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. కాకినాడలోని శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో కాకినాడ నగరంలో రహదారులన్నీ జలమయమయ్యాయి. జిల్లాలో ఉదయంనుంచి సాయంత్రం 5గంట ల వరకు మొత్తం 521.6 మిల్లీమీటర్ల వర్షపా తం నమోదైంది.తొండంగిలో అత్యధికంగా 39.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్య ల్పంగా గండేపల్లిలో 10.8 సెంటీమీటర్ల వర్షపా తం నమోదైంది. కోటనందూరులో 36.8, తుని లో 36.6, పిఠాపురంలో 36.2, ఏలేశ్వరం 26.6, కొత్తపల్లి 26.6, - మిగతా3లో

## కేశినేని శివనాథ్‌ను కలిసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**ఏసీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంపీకి శుభాకాంక్షలు**

**అంకుశం ప్రతినిధివిజయవాడ : ఆగస్టు 17**

ఆంధ్రాలో మీ నాయకత్వంలో క్రికెట్ దినదినాభివృద్ధి చెందుతుం దని యువ క్రికెటర్లకు ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూఆంధ్ర క్రికెట్అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా విజయవాడ ఎంపీ కేసినేని శివనాథుని కలిసిశ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యే గౌతు శిరీష శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గౌతు శిరీష ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు.



## మోదీ చాలా ప్రమాదకారి.. గద్దె దింపాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
- బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదు
- దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం
- అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటి



## ఢిల్లీకి మంత్రి నారా లోకేష్

**పెండింగ్ ప్రాజెక్టులపై రేపు కేంద్ర మంత్రులతో లోకేష్ భేటీలి**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈరోజు రాత్రి ఢిల్లీ వెళ్లనున్నారు. మంత్రి లోకేష్ సోమవారం ఈమేరకు పలువురు కేంద్రమంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు కేంద్రమంత్రులతో భేటీ అయిన లోకేష్ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టుల రాకతోపాటు వేగవంతంగా అనుమతులు మంజూరవుతున్నాయి. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్ ను నిలిపేందుకు లోకేష్ - మిగతా3లో




# తుంగభద్ర వారియర్స్ అద్భుత విజయం




- కాకినాడ కింగ్స్ పై 10 వికెట్ ల తేడా తో తుంగభద్ర వారియర్స్ ఘనవిజయం
- పాయింట్ల పట్టిక లో 2 వ స్థానానికి చేరుకున్న తుంగభద్ర వారియర్స్
- బౌలింగ్లో రాణించిన స్టీఫెన్ తోషిత్ యాదవ్ సౌరబ్ కుమార్
- బ్యాటింగ్ లోఅదరగొట్టిన డిపి ప్రశాంత్ జ్ఞానేశ్వర్









# తుంగభద్ర వారియర్స్ అద్భుత విజయం

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం ఆగస్టు 17**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఫోర్ అద్భుతంగా జరుగుతుందని పెద్ద ఎత్తున క్రికెట్ క్రీడాభిమానులు తరలివస్తున్నారని ఇది యువ క్రికెటర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు మ్యాచులు లీగ్ పోటీలు చివరి దశకు చేరుకున్నాయని దీని తర్వాత నాకౌట్ పద్ధతులలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తామని 23 వ తారీఖున ఫైనల్ పోటీ అంగరంగ వైభవంగా వైజాగ్ స్టేడియం లో నిర్వహిస్తామని సానా సతీష్ బాబు తెలిపారు ఇప్పటివరకు జరిగిన మ్యాచ్లలో యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారని వారికి బంగారు భవిష్యత్తు ఉందని వారికి అన్ని విధాలుగా ఆంధ్ర క్రికెట్ సంఘం అండగా ఉంటుందని సానా సతీష్ బాబు అన్నారు

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో భాగంగా శనివారం సాయంత్రం తుంగభద్ర వారియర్స్ కాకినాడ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో తుంగభద్ర వారియర్స్ 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. వర్షం కారణంగా 7 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ కాకినాడ కింగ్స్ నిర్ణీత 7 ఓవర్లలో 7




వికెట్లు కోల్పోయి 37 పరుగులు చేయగా 38 పరుగులు విజయలక్ష్యం తో బరిలో దిగిన తుంగభద్ర వారియర్స్ కేవలం 13 బంతుల్లోనే 41 పరుగులు చేసి మరో 4.5 ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

అంతకుముందు టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్ చేసిన కాకినాడ కింగ్స్ బ్యాటింగ్ సమయంలో 2.2 ఓవర్ లో వద్ద భారీ వర్షం కురవటం తో మ్యాచ్ కు అంతరాయం కలగడంతో మ్యాచ్ డక్వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 7 ఓవర్లకు కుదించారు. కాకినాడ కింగ్స్ జట్టులో మనీష్ గోళమారు 10 బంతులలో రెండు ఫోర్ ల సహాయంతో 14 పరుగులు మినహా ఇతర బ్యాటర్లు రెండంకెల స్కోరు సాధించలేకపోయారు అదేవిధంగా తుంగభద్ర వారియర్స్ బౌలర్లలో చీపురుపల్లి స్టీఫెన్ 2, తోషిత్ యాదవ్ 2 వికెట్లు తీయగా సౌరబ్ కుమార్, ఏం.దీపక్ కేవీ, శశికాంత్ లు ఒక్కొక్క వికెట్ తీశారు.

38 పరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన తుంగభద్ర వారియర్స్ జట్టులో ఓపెనర్ సి.ఆర్.జ్ఞానేశ్వర్ ఆరు బంతులలో ఒక సిక్స్ రెండు ఫోర్ లతో 15 పరుగులు చేయగా ప్రశాంత్ కుమార్ ఏడు బంతులలో మూడు సిక్సులు ఒక ఫోర్ తో 25 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించారు. తొలివర్లోనే 2 వికెట్స్ సాధించి జట్టు విజయం లో కీలక పాత్ర వహించిన చీపురుపల్లి స్టీఫెన్ ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

ఈ విజయం తో తుంగభద్ర వారియర్స్ ఆడిన 5 మ్యాచ్ లలో 3 విజయాలు 2 ఓటములతో 6 పాయింట్లు సాధించి పాయింట్ల పట్టిక లో 2 వ స్థానంకు చేరుకోగా , కాకినాడ కింగ్స్ జట్టు ఆడిన 4 మ్యాచ్ లలో 1 విజయం 3 ఓటములతో 2 పాయింట్లు సాధించి ఆఖరి స్థానం లో ఉంది.

# రెడ్ అలర్ట్



-మొదటిపేజీ తరువాయి

కాకినాడ రూరల్ 26.2, సామర్లకోట 25.4, ప్రత్తిపాడు 24.2, గొల్లప్రోలు 24.2, రౌతులపూడి 24.2, తాళ్లరేవు 23.2, కాకినాడ అర్బన్ 23.2, కాజులూరు 22.8, శంఖవరం 22.0, కిర్లంపూడి 21.4, కరప 21.2, పెద్దాపురం 19.2, పెదపూడి 17.2, జగ్గంపేట 14.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

అల్పపీడన ప్రభావంతో మరో మూడురోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉండడంతో కాకినాడ పోర్టులో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మరికొన్ని రోజులపాటు కొ నసాగించనున్నట్టు విశాఖ తుపాను హెచ్చరిక ల కేంద్రం అధికారులు తెలిపారు. మత్స్యకారు లు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని సూచించారు. మరోవైపు ఈ వర్షాలు వ్యవసాయ పనులకు ఉపయోగకరంగా ఉంటాయని రైతు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### నేడు ఒకటి, 23న మరొకటి

దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాబోయే మూడురోజుల్లో కోస్తా జిల్లాలో కొన్ని చోట్ల భారీనుంచి అతిభారీవర్షాలు కురిసే ప్రమా దం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పే ర్కొంది. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం ఏర్పడొ చ్చని వాతావరణశాఖ వెల్లడించింది. ఈనెల 23న బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు నెలలో భారీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయి.

### ప్రజలు అప్రమత్తంగా ఉండండి

అల్పపీడనం వాయువ్య దిశలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నందున వచ్చే 24 గంటల్లో కాకినాడ జిల్లాలో భారీ నుంచి అతి భా రీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరిక జారీ చేశారు. ప్రజలంతా ఇళ్లల్లోనే సురక్షితంగా ఉం డాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోను ప్రజ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను వాగులు, వంకలు వంటివి దాటే ప్రయ త్నం చేయవద్దన్నారు.

భారీవర్షాల నేపథ్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్లో నిర్వహించే ప్రజాఫిర్యాధుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్)ను రద్దు చేసినట్టు కలెక్టర్ షాన్‌మోహన్ ప్రకటించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ పీజీఆర్ఎస్‌ను రద్దు చేశామని కార్పొరేషన్ కమిషనర్ భావన తెలిపారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలోనూ..

జిల్లాలో ఈరెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈనెల 18వతేదీ సోమవారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను రద్దు చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆదివారం జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురి సింది. దీంతో ప్రజాజీవనం స్తంభించింది. వ్యాపారసంస్థలు మూతబడ్డాయి. భారీవర్షంతో జిల్లావ్యాప్తంగా వరిపొలాలు నీట మునిగి అన్నదాతలకు ఇబ్బందులు మొదలయ్యాయి. దీనికితోడు పలుచోట్ల ప్రధానమైన డ్రైన్లతోపాటు మైనరు డ్రైన్లు వర్షపునీటితో నిండి పొంగి ప్రవహించడంవల్ల పంటపొలాల్లో వర్షపునీరు దిగే మార్గం లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

### కంట్రోల్ రూముల ద్వారా సమీక్ష

రెండురోజులపాటు జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని కలెక్టర్ మహేష్‌కుమార్ హెచ్చరిక జారీ చేయడంతోపాటు కలెక్టరేట్ సహా ఆర్డీవోలు, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దీనికితోడు గోదావరిలో కూడా వరద నీటి మట్టం పెరుగుతోంది. లంక ప్రాంతాల్లోకి వరద ప్రవాహం చొచ్చుకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఆదివారం నాటి వర్ష ప్రభావంవల్ల జిల్లావ్యాప్తంగా అధికారులు ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులపై సమీక్షించారు. కొన్నిచోట్ల తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అప్రమత్తమయ్యారు. ఇరిగేషన్, డ్రైన్స్, రెవెన్యూ సహా ప్రభుత్వశాఖల ఉద్యోగులు వర్ష ప్రభావ ప్రాంతాల్లో పర్యటించారు. వర్షాలతో జిల్లావ్యాప్తంగా పంట పొలాలు మునగడంతో ఇబ్బందులను పరిశీలించి చేలల్లో ఉన్న ముంపును బయటికి పంపించేందుకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమయ్యారు. కోనసీమలోని కొన్ని మండలాల్లో పంటచేలు మరోసారి ముంపునకు గురికావడంవల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ప్రారంభ దశలోనే పంట పొలాల ముంపుతో తీవ్రమైన నష్టాలను కలగజేస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో గౌతమీ, వశిష్ఠ, వైనతేయ, వృద్ధగౌతమీ నదీపాయల్లో వరద ప్రవాహం పెరుగుతోంది. మహారాష్ట్రలో భారీవర్షాలవల్ల గోదావరినదికి వరదలు తీవ్రస్థాయిలో పోటెత్తుతాయని జలవనరులశాఖ నిపుణుల అంచనాలతో ప్రజలు, అధికారులు అప్రమత్తమవుతున్నారు.

### మరో అల్పపీడనం

బంగాళాఖాతంలో ఈనెల 18, 23 తేదీల్లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ చేసిన హెచ్చరికలతో కోస్తా ఆంధ్ర పరిధిలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల భారీనుంచి అతిభారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ఈనెల 18, 19 తేదీల్లో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. దీంతో మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

# చేపలు సరే... తిమింగలాల సంగతేంటీ

**ఒంగోలు :** ఆర్జీవీ.. అలియాస్ రామ్‌గోపాల్ వర్మ.. తెలుగు ప్రజలకే కాదు.. బాలీవుడ్ అభిమానులకు సుపరిచితమైన పేరు. ముఖ్యంగా 2019 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి తనవంత సహకారం అందించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు రామ్‌గోపాల్‌వర్మ సైలెంట్ అయ్యారు. కానీ గతంలో చేసిన వ్యాఖ్యలపై కేసులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఒంగోలు పోలీస్ స్టేషన్‌కు విచారణకు కోసం వచ్చారు. చిన్న నాయకులపై చర్యలు తీసుకుంటూ, పెద్ద నాయకులను వదిలేస్తున్న ఈ వ్యవహారం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోందని పేర్కొన్నారు.రామ్ గోపాల్ వర్మ ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరైన సంఘటన రాజకీయ కోణం నుంచి చర్చనీయాంశమైంది. వైసీపీ హయాంలో ఆయన టీడీపీ నాయకులైన చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, మార్ఫింగ్ చిత్రాలు పెట్టారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. 'వ్యూహం' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఈ చర్యలు రాజకీయంగా ప్రేరేపితమని టీడీపీ నాయకుడు ముత్తనపల్లి రామలింగం ఫిర్యాదు చేశారు. ఆర్జీవీ ముందస్తు బెయిల్ పొందినప్పటికీ, హైకోర్టు ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యారు. అయితే, ఈ కేసు న్యాయపరమైన చర్య కన్నా రాజకీయ కక్ష సాధింపుగా పరిగణించబడుతోంది. వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో ఆర్జీవీ సమావేశం కావడం ఈ అనుమానాలను మరింత బలపరిచింది.మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇటీవల దాఖలు చేసిన అనుబంధ ఛార్జ్‌షీట్‌లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రధాన సూత్రధారిగా పేర్కొనడం గమనార్హం. అయితే, ఈ కేసులో ఇప్పటివరకు జగన్‌కు నోటీసులు జారీ కాలేదు, విచారణకు హాజరయ్యే అవకాశం కూడా అస్పష్టంగా ఉంది. ఈ విషయంలో వైఎస్ షర్మిల స్వయంగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం గమనార్హం. 'చిన్న నాయకులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు, బెయిల్‌లతో సమయం వృథా చేస్తున్నారు, కానీ ప్రధాన నిందితులపై చర్యలు లేవు. ఈ కేసు రాజకీయ ఒత్తిడి కారణంగా నీరసించినట్లు కనిపిస్తోంది, ఇది ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది అని పేర్కొన్నారు.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వివేకా కుమార్తె సునీతా రెడ్డి నిరంతరం పోరాటం సాగిస్తున్నారు. ఢిల్లీ నుంచి కడప వరకు ఆమె అధికారులను కలుస్తూ, న్యాయం కోసం కృషి చేస్తున్నారు. అయితే, ఈ కేసులో గణనీయమైన పురోగతి కనిపించడం లేదు. అవినాష్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నప్పటికీ, రాజకీయ ప్రభావం కారణంగా ఈ కేసు నెమ్మదిగా సాగుతున్నట్లు భావిస్తున్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందనే విమర్శలు వస్తున్నాయి.మిథున్ రెడ్డి, చెవిరెడ్డి వంటి వైసీపీ నాయకులపై అరెస్టులు, విచారణలు జరుగుతున్నప్పటికీ, వారు త్వరలోనే బెయిల్‌పై విడుదలవుతున్నారు. ఇది న్యాయవ్యవస్థ పరిమితులను సూచిస్తుంది. పెద్ద నాయకులైన జగన్, అవినాష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం జాప్యం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితి ప్రజల్లో 'చిన్న చేపలను వేటాడుతూ, తిమింగలాలను వదిలేస్తున్నారు' అనే అభిప్రాయాన్ని కలిగిస్తోంది. రాజకీయ ఒత్తిడి, శక్తివంతమైన నాయకుల ప్రభావం వల్ల న్యాయం అమలులో ఆటంకాలు ఏర్పడుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.కూటమి ప్రభుత్వానికి మిగిలిన మూడేళ్ల కాలంలో ఈ కేసుల్లో పెద్ద నాయకులపై చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందా? మద్యం కుంభకోణం, వివేకా హత్య కేసుల్లో ప్రధాన నిందితులను విచారణకు రప్పించడం, న్యాయం అమలు చేయడం పెద్ద సవాలుగా కనిపిస్తోంది. సిట్, పోలీసు విభాగాలు 'బిగ్ బాస్'ల వరకు చేరుకోవడానికి సమర్థవంతమైన వ్యూహాలు రూపొందించాల్సి ఉంది. లేకపోతే, ఈ కేసులు కేవలం మీడియా హైప్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

## ఢిల్లీకి మంత్రి నారా లోకేష్

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రేపటి పర్యటనలో రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు చెబుతారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డురవాణా, రహదార్ల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తో మంత్రి లోకేష్ సమావేశమవుతారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం తరపున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేస్తారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చేసుకుంటూ తగినన్ని బృందాలను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని దిశానిర్దేశం చేశారు. కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేస్తూ.. ముందస్తు హెచ్చరికల ఆధారంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని స్పష్టం చేశారు.

## జగన్ మైండ్ గేమ్ స్టార్ట్?

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నట్లు టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ పై కడా జగన్ విమర్శలు చేశారు.. మాణికం ఠాకూర్ చంద్రబాబు నాయుడును విమర్శించడం లేదని, ఆయన ప్రభుత్వంలో జరిగే అవినీతిని ఎత్తి చూపడం లేదని, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీని వదిలేసి ప్రతిపక్షంలో ఉన్న తమపై విమర్శలు చేయడమంటే లోపాయి కారీ ఒప్పందం ఏమిటో అర్థమవుతుందని వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం రాజకీయ ఎత్తుగడల్లో ఒక భాగమేనంటున్నారు. బీజేపీతో చంద్రబాబును దూరం చేస్తే తప్ప తనకు తిరిగి అధికారం దక్కదని భావించిన జగన్ ఇక ఇటీవల ఈ తరహా రాజకీయం మొదలుపెట్టారని టీడీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. గతంలో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని రాహుల్ గాంధీతో ప్రచారంలో పాల్గొన్న ఫొటోలను కూడా వైసీపీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారంటే ఆ దిశగా ప్రయత్నాలు జగన్ పార్టీ మొదలు పెట్టినట్లే అనుకోవాల్సి ఉంటుంది

## ఇక జియో పొలిటికల్ షిఫ్ట్..

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు అంటూ ఉండరంటారు కదా.. అయితే ఇది కొన్ని సందర్భాల్లో దేశాలకూ వర్తిస్తుంటుంది. ప్రత్యర్థిగా భావిస్తున్న దేశాలతోనే జట్టుకట్టే పరిస్థితి ఉండొచ్చు. ఇప్పుడు భారత్ ? చైనా బంధం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తోంది. ఓవైపు ట్రంప్ దూకుడు భారత్, చైనాకు చాలానే కలిసి వస్తోంది. జియోపొలిటికల్ షిఫ్ట్ అనేది ఒకటి ఉంటుంది. ట్రంప్ కారణంగా ఇది వర్కవుట్ అవుతోంది.భారత్ చైనా మధ్య స్నేహబంధం. ఒక నమ్మకం సరికొత్త బంధానికి పునాది వేస్తుంది. ఒక అవకాశం.. సత్సంబంధాలను పెంచుతుంది. ఒక అవసరం కలిసి నడిచేలా చేస్తుంది. ఇది ఇప్పుడు భారత్ చైనాకు వర్తిస్తుంది. ఎందుకంటే 2020లో గాల్వన్ లోయలో ఘర్షణ తర్వాత కథ అంతా మారిపోయింది. దూరం పెరిగింది. అయితే ఆ దూరం ఎప్పుడూ అలాగే ఉండదు కదా. ఇటీవలి పరిస్థితులు కలిసి వచ్చాయి. రెండు దేశాల మధ్య మళ్లీ కొత్తబంధం చిగురించేలా చేశాయి. భారత ఉత్పత్తులపై ట్రంప్ 50 శాతం టారిఫ్ లు విధించిన తర్వాత ఈ రెండు దేశాలు దగ్గరవుతున్నాయని ఇప్పుడు అనుకుంటున్నారు. అయితే మార్చిలో చైనాపై 20 శాతం ట్రంప్ టారిఫ్ లు విధించినప్పుడే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. అమెరికా ఓవరాక్షన్ కు చెక్ పెట్టేందుకు, పవర్ పాలిటిక్స్ ను అడ్డుకునేందుకు కలిసి పని చేద్దామన్నారు. అప్పటి నుంచే భారత్ ? చైనా మధ్య పరిస్థితులు అనుకూలించడం మొదలైంది. చెప్పాలంటే మొదట ఒక మెట్టు చైనానే దిగింది. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి రాక. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఢిల్లీకి వస్తున్నారు. జాతీయ భద్రతా సలహాదారు దోవల్ తో భేటీ అవుతారు. ఈనెల 31న ప్రధాని మోడీ చైనా పర్యటన కంటే ముందుగానే ఈ పరిణామం చోటు చేసుకుంటుండడం ఆసక్తికరంగా మారుతోంది. ఎందుకంటే మాట్లాడుకునేవి చాలా ఉన్నాయి. పరిష్కరించుకునేవీ ఉన్నాయి. సో ఇటీవలి కాలంలో భారత్ చైనా ప్రతినిధులు, ప్రభుత్వ వర్గాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. రాజకీయంగా పరస్పర విశ్వాసం పెంచుకోవడం, సహకారాన్ని విస్తరించడం ఇవన్నీ రెండు దేశాల మధ్య బంధాన్ని మరో లెవెల్ కు తీసుకెళ్లేలా కనిపిస్తున్నాయి ట్రంప్ టారిఫ్ లకు చెక్ పెడుదామని చైనా ముందుకు రావడం, ప్రధాని మోడీ ఏడేళ్ల తర్వాత చైనాకు వెళ్లాలని డిసైడ్ అవడం, సరిహద్దు వాణిజ్యం మళ్లీ ప్రారంభించాలని అనుకోవడం, బార్డర్ లో పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించడం, డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభించాలనుకోవడం, చైనీస్ పౌరులకు టూరిస్టుల వీసాల మంజూరుపై ముందడుగు పడడం, చైనా కంపెనీల పెట్టుబడుల నిబంధనలను సడలించాలనుకోవడం ఇవన్నీ కీలక పరిణామాలుగా కనిపిస్తున్నాయ్. సరిహద్దు వాణిజ్యం మళ్లీ మొదలు పెట్టేలా చర్చలు. ఓవరాల్ గా చూస్తే భారత్ చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం, ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఏర్పడిన ఉద్రిక్తతల నుంచి రిలీఫ్ కనిపిస్తోంది. ఈ సంబంధాలు పెరగడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు, భారత్‌పై విధించిన అధిక టారిఫ్ లు కీలకంగా మారాయి. ఫస్ట్.. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నిలిపేసిన సరిహద్దు వాణిజ్యాన్ని పునఃప్రారంభించేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ ట్రేడ్ ఉత్తరాఖండ్ లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్ షిప్కీ లా పాస్, అలాగే సిక్కిం నాథు లా పాస్ ఇలా మూడు హిమాలయన్ సరిహద్దుల ద్వారా జరుగుతుంది. ఈ సరిహద్దు వాణిజ్యం విలువలో చిన్నదైనప్పటికీ రెండు దేశాల మధ్య సామాజిక ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడంలో కీ సిగ్నల్ గా ఉంది. సో ఇది త్వరలో ప్రారంభించాలనుకోవడంపై చైనా రియాక్ట్ అయింది. ఈ వాణిజ్యంతో సరిహద్దు ప్రాంత వాసుల లైఫ్ క్వాలిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నది చైనా. 2020కి ముందున్న పెట్రోలింగ్ విధానం పునరుద్ధరణ. భారత్ చైనా మధ్య దౌత్యపరమైన పురోగతి కూడా కనిపిస్తోంది. 2024 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందంతో 2020కి ముందు ఉన్న పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ఇదొక కీలక ముందడుగుగా మారింది. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 31న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ ? సాఅూ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. ఏడేళ్ల తర్వాత చైనా పర్యటనకు మోడీ వెళ్తుండడం ఇదే తొలిసారి. ఈ టైంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ జరగనుంది. అటు 2020 నుండి నిలిపేసిన డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రెడీగా ఉండాలని విమానయాన సంస్థలకు కేంద్రం సూచించింది కూడా. చైనాతో భారత్‌కు 85 బి. డాలర్ల వాణిజ్య లోటు. సో ఈ ప్రయత్నాలన్నీ ఆర్థిక దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక ముందడుగుగా మారుతాయి. వాణిజ్యం, చర్చలను తిరిగి ప్రారంభించడం ద్వారా రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించడానికి సహకారాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడనున్నాయి. అటు వాణిజ్య బంధంపైనా ఫోకస్ పెడుతున్నాయి. 2023-24లో భారత్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ద్వైపాక్షిక వాణిజ్యం 118.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే ఇండియా 85 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని తగ్గించేందుకు చైనాలో మన మెడిసిన్స్, అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ యాక్సెస్‌ను పెంచాలని భారత్ కోరుతోంది. సో రాబోయే రోజుల్లో అన్నీ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా అమెరికాను ఎదుర్కోవడం చైనాకు కీలకం. అందుకు భారత్ సపోర్ట్ కావాలి. అదే సమయంలో మన ప్రాధాన్యతలకు మనకు ఉన్నాయి. అయితే చైనాను పూర్తిగా నమ్మకుండా జాగ్రత్తగా వ్యవహరించడమే కీలకమైన విషయం. ట్రంప్ టారిఫ్‌లతో మారిన కథ. కొన్ని అవకాశాలు ఆటోమేటిక్ గా కలిసి వస్తాయి. ఇప్పుడు భారత్ చైనా సంబంధాల మెరుగువడంలో కూడా చాలానే కలిసి వచ్చాయి. ఈ రెండు దేశాల దౌత్య సంబంధాలకు ఈ ఏప్రిల్ లో 75 ఏళు పూర్తయ్యాయి.

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.

- రాఖీ కట్టి సోదరభావం వ్యక్తం చేసిన ధర్మవరం మహిళలు
- మహిళలే సమాజ శక్తి - మంత్రి సత్యకుమార్ యాదవ్
- అక్కాచెల్లెళ్ల రాఖీ నా బాధ్యతను గుర్తు చేస్తుంది - మంత్రి సత్యకుమార్ యాదవ్
- సోదరీమణుల ఆశీర్వాదం ధర్మవరం అభివృద్ధికి బలం - మంత్రి సత్యకుమార్ యాదవ్
- మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చిన మంత్రి





**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 17** :ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన మహిళలు మాట్లాడుతూ, ధర్మవరం పట్టణం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు కృషి చేస్తున్న తీరు పట్ల తమకున్న గౌరవాన్ని తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా సోదరీమణులుగా తమపై రక్షణ, ఆదరణ ఉండాలని ఆకాంక్షించారు. సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలే సమాజానికి శక్తి. తల్లులుగా, అక్కాచెల్లెళ్లుగా, గృహిణులుగా, వృత్తి నిపుణులుగా ప్రతి రంగంలోనూ మహిళలు సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారు. వారికి రక్షణ, గౌరవం కల్పించడం నా ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**అంకుశం న్యూస్ రాజమండ్రి ఆగస్టు 17:** కృష్ణాష్టమి ని పురస్కరించుకుని నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కృష్ణుని ఆలయాల్లో జరిగిన పూజాది కార్యక్రమాలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. మెయిన్ రోడ్డు, గోపాల్ నగర్ పుంత రోడ్డు, సీతంపేట, దేవీ చౌక్ తదితర ప్రాంతాల్లో ఉన్న కృష్ణుని ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద జరిగిన ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భగవద్గీతలోని అయన బోధలు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేస్తాయన్నారు. "పరిపాలన, ప్రేమ, భక్తి" వంటి విలువలను శ్రీకృష్ణుడు జగత్తుకి నేర్పించాడని, చిన్నారి కాలంలో అయన చేసిన తప్పింపు వినోదాలు, మక్కాజొన్నలు, పెరుగు, నెయ్యి ప్రేమ ఆయన విశేష ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె ఉమా జయంతి వేడుకలు అనాధ ఆశ్రమంలో పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ.. ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి.



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 17:**బాలాజీ విద్యాసంస్థల మాజీ కరెస్పాండెంట్ కీర్తిశేషులు శ్రీ మతి పల్లె ఉమా 65వ జయంతి వేడుకలు సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది, విద్యార్థులు అందరూ కూడా ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలోని అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు తరపున ప్రపుల్ల చంద్ర కాలేజీ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్

**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 17:** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ఎస్ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు శ్రీజ, పవన్ లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాలకొల్లు చేరుకున్న మంత్రి నారా లోకేష్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ ను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పొత్తూరి రామాంజనేయ రాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో 18న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : డిఆర్ఓ ఏ.మలోల



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 17 :** అనంతపురం జిల్లాలోని అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్ఓ విజ్ఞప్తి చేశారు.ఙఈనెల 18వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణఈనెల 18వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం

- పరిటాల సునీత పరిటాల శ్రీరామ్





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 17** :మీకు అన్ని విధాలుగా అండగా ఉంటాం ధైర్యంగా ఉండండి పార్టీ మేము అన్ని విధాలా తోడుగా ఉంటాం మీ కుటుంబానికి కావాల్సిన సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలుగుదేశం నాయకుని కుటుంబ సభ్యురాలు రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఓదార్చారు. రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, P.R .కొట్టాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బండారు చిన్న సుబ్బరాయుడు గారు గత రాత్రి మరణించగా నేడు మండల నాయకులతో కలసి గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ గారు, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు

## ధర్మవరం లో స్వాతంత్ర్య సమర యోధులకు సత్కారం !



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 17:** అలనాటి స్వాతంత్ర్య సమర యోధులకు వీరులకు నిలయమైన ధర్మవరం పల్లెం వారింట ఆదివారం జరిగిన ఒక కార్యక్రమం లో పల్లెం వేణుగోపాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్ధ సారధి లను ఘనంగా సత్కరించారు. 15 వ వార్డు చేనేత నాయకులు పల్లెం కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మవరం లో తొలి ఎమ్మెల్యే పల్లెం వేంకటేశన్ గృహ%శీ% వద్ద గతం లో బ్రిటిష్ వారిని ఎదిరించిన సంఘటన ఆయన గుర్తుకు చేశారు. పుట్లమ్మ గుడి వద్ద భారత దేశం గురించి చర్చించి ఎంతో కృషి చేసిన అమర వీరులకు జోహార్లు అర్పించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ%శీ% సందర్భంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

- చైర్మన్ గా భీమవరపు శంకర్ రెడ్డి నియామకం




**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 17:** నున్నలోని కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం జరిగింది. దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలత దేవి నూతన ధర్మకర్తల మండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ కాశీ విశేశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ గా భీమవరపు శంకర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అలాగే మండలి సభ్యులుగా డాక్టర్ మున్నంగి శ్రీహరి, తల్లిబోయిన దుర్గా రావమ్మ, దర్శి సుజాత లక్ష్మీ, యనగంటి సాంబశివరావు, అంగజాల శివయ్య, డాక్టర్ నల్లూరి ప్రసాదరావు, బేతపూడి చిన్ని, వడ్లపూడి పుణ్యవతి నియమితులయ్యారు. కాగా మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఆలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ కమిటీ కృషి చేస్తుందన్నారు.

పల్లె ఉమా జయంతి వేడుకలు

## పల్లె ఉమా జయంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన పల్లె కుటుంబ సభ్యులు,


- పల్లె ఉమా గారి జయంతి సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులు అభిమానులు.





**అంకుశం ప్రతినిధిఅనంతపురం /పుట్టపర్తి 17:** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి సతీమణి పల్లె ఉమా గారి జయంతి వేడుకలు అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన పల్లె ఉమా ఘాట్ వద్ద ఆదివారం కీశే. పల్లె ఉమా జయంతి సందర్భంగా మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి,మాజీ మంత్రి వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ఆయన సతీమణి సౌభాగ్యరాణి ,మనుమడు,మనుమరాలు వియాన్ , వన్స్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితో పాటు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దు పార్టీ లక్ష్మీనారాయణ పల్లె కుటుంబ సభ్యులు,బంధువులు ,బాలాజీ ఎడ్యుకేషన్,పివికెకే విద్యాసంస్థల ఉద్యోగులు, సిబ్బంది పల్లె ఉమా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా గారు పేదలకు చేసిన సేవలు ఎనలేనివని పలువురు ఉద్యోగులు సిబ్బంది కొనియాడారు. అనంతపురం నగరంలో పి వి కే ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగులు సిబ్బంది మరియు బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో పల్లె ఉమా జయంతి సందర్భంగా పలు వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రులు నగరంలోని పలుచోట్ల పేదలకు పండ్లు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున కీర్తిశేషులు పల్లె ఉమా గారి జయంతి సందర్భంగా ఆదివారం టిడిపి శ్రేణులు ,పల్లె అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పల్లె ఉమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పల్లె ఉమా గారు పుట్టపర్తి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకున్నారని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో పల్లె ఉమా ట్రస్ట్ ద్వారా వారి కుటుంబ సభ్యులు నియోజవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలు పొందాలని ఆకాంక్షించారు. పుట్టపర్తి బుక్కపట్నం నల్లమాడ ఓడి చెరువు మమడగురు మండలాల్లో పల్లె జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం






**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 17:** శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో ఆదివారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని (శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులోభాగంగా శ్రీమలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందుగా శ్రీమలయప్పస్వామివారు, శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా పలు ప్రాంతాల్లో సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ ఆసుపత్రి స్వర్ణోత్సవ సంబరాలు

**పోరుమామిళ్ల, ఆగస్ట్17(అంకుశం పత్రిక):** ఎస్వీవి ప్రసాద్ ఆసుపత్రి సేవలు 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని సిసిఆర్ ఫంక్షన్ హాల్ నందు డాక్టర్ ప్రసాద్ రెండవ కుమారుడు రాష్ట్ర ఆప్కాస్ మాజీ బోర్డు మెంబెర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంఎల్సీ గోవిందరెడ్డిచే జ్యోతి ప్రజ్వలన గావించి, దివంగత డాక్టర్ ప్రసాద్ కు నివాళులు అర్పించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఎల్సీ మాట్లాడుతూ... డాక్టర్ ప్రసాద్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన కుమారులు డాక్టర్ వెంకటేశ్వర్ రావ్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిలు స్వర్ణోత్సవ వేడుకలు గొప్పగా నిర్వహించడం, ఈ కార్యక్రమంలో నేను కూడా భాగం పంచుకోవడం చాల ఆనందంగా వుంది అన్నారు. చుట్టు ప్రక్కల నాలుగు మండలాలకు ప్రసాద్ అందించిన వైద్య సేవలు మరువలేనివని, అభినందనీయమని అన్నారు. ప్రసాద్ 1975 సంవత్సరంలో ఆసుపత్రిని స్థాపించి సుమారు 32 సంవత్సరాల సుధీర్ఘంగా వైద్య సేవలు అందించగా తదుపరి ఆయన కుమారుడు కళ్యాణ్ చక్రవర్తి, కోడలు మృదుల వైద్య సేవలు కొనసాగించడం అభినందనీయం అన్నారు. పోరుమామిళ్ల ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలు అందించాలనే మంచి ఉద్దేశ్యంతో తన ఇద్దరు కుమారులను కూడా వైద్యులుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి కళ్యాణ్ చక్రవర్తి తండ్రి ఎస్వివి ప్రసాద్ అన్నారు. మొత్తం కుటుంబాన్ని డాక్టర్లుగా మలచుకున్న ఘనత ప్రసాద్ కే దక్కుతుంది అన్నారు. ఈరోజు మన ప్రాంతంలో అనేక మంది డాక్టర్లు అయ్యేందుకు ప్రసాద్ స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. వైద్య పరంగా, రాజకీయంగా డాక్టర్ ప్రసాద్ సేవలు





ఈప్రాంత ప్రజలు మరువలేరు అన్నారు. నేను కూడా నారాజకీయ జీవితం తొలినాళ్లలో డాక్టర్ ప్రసాద్ సహాయం కోరినవాడినే అని ఎంఎల్సీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ తో బాటు ఆనాడు పోరుమామిళ్ల ప్రాంతానికి ఎనలేని సేవలు అందించిన ప్రముఖ వైద్యులు శివరామకృష్ణా రావు, జయరామిరెడ్డిలను కూడా ఎంఎల్సీ గుర్తు చేశారు. డాక్టర్ ప్రసాద్ మరణం మన ప్రాంత ప్రజలకు తీరని లోటు అన్నారు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ కళ్యాణ్ చక్రవర్తి కూడా మన ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించడమే కాకుండా రాజకీయంగా కూడా ముందుకు పోతున్నారని, తండ్రి పేరిట చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, పేద విద్యార్థులకు, అనాథలకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటూ, అందరి మనస్సుల్లో నిలిచి పోతున్నారని, ఇంకా ఇంకా ఎదగాలని ఎంఎల్సీ అన్నారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు అతిధిలు దివంగత డాక్టర్ ప్రసాద్ వైద్యపరంగా, రాజకీయంగా పోరుమామిళ్ల ప్రాంత ప్రజలకు అందించిన సేవల గూర్చి కొనియాడారు. అనంతరం కళ్యాణ్ చక్రవర్తి దంపతులను కార్యక్రమానికి వచ్చిన ప్రజలు, అభిమానులు శాలువ, పూల మాలలతో సన్మానించారు. ప్రసాద్ ఆసుపత్రిలో సుదీర్ఘ సేవలు అందించిన సిబ్బందిని కూడా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ కరెంటు రమణారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల వైస్ఎంపి లు పి సి.బాషా, మాజీ జడ్పీటీసీ శారాదమ్మ, చెన్ను రాజశేఖర్, రాజీవ్ బాషా, అంకన గురివిరెడ్డి, బొల్లు రామ్ మోహన్ వైష్ణవి స్కూల్ కరెస్పాండెంట్ రామ కృష్ణ, రాళ్లపల్లి నరసింహులు, రాళ్లపల్లి రవి, డాక్టర్ ప్రసాద్ కుటుంబ సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్ రావు,డాక్టర్ నాగమని,డాక్టర్ దీప్తి,డాక్టర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) నిర్వహణ
- సోమవారం ఉదయం 9.30 నుంచి 1.00 గంట వరకు పిజిఆర్ఎస్
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు 17 :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారులి. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారులి.

**కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :**
ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు లినమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునులి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అర్ధ సెంచరిలతో కదంతొక్కిన అర్షియా, నేహా

- ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిన పద్మజ
- బౌలింగ్ లో రాణించిన తేజస్విని, చక్రీక, ప్రవల్లిక రెడ్డి, విష్ణుప్రియ
- చిత్తూరు, అనంతపురం జట్ల విజయం








**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం ఆగస్టు 17:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ మ్యాచ్ లో అనంతపురం ఓపెనర్లు అర్షియా (69), నేహా (62), అద్భుతమైన బ్యాటింగుతో అర్ధ సెంచరీలతో కదంతొక్కరు వీరు మొదటి వికెట్ కు 140 పరుగుల భాగ్యస్వామ్యం నెలకొల్పి జట్టుకు భారీ స్కోరును అందించారు. ఉదయం వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం కావడంతో అంపైర్లు మ్యాచ్ ను 21 ఓవర్లకు కుదించారు అనంతపురం ఆర్డీటి క్రీడా మైదానంలోని ఆనంతపురం క్రికెట్ గ్రౌండ్ లో కడప, అనంతపురం మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన అనంతపురం 21 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 140 పరుగులు తీశారు. అనంతపురం ఓపెనింగ్ బ్యాటర్లు అర్షియా 58 బంతుల్లో 9 ఫోర్లతో 69, నేహా 68 బంతుల్లో 4 ఫోర్లతో 62 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. రెండో ఇన్నింగ్స్ లో కడప 21 ఓవర్లలో 102/5 పరుగులు చేయడంతో 38 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. కడప బ్యాటర్లు వింధ్య భారతి 39, నీతిషా రెడ్డి 25 పరుగులు తీశారు. అనంతపురం బౌలర్లు తేజస్విని, చక్రీక చెరో రెండు వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా అర్షియా ఎంపికైంది

**చిత్తూరు వర్సెస్ కర్నూలు**
చిత్తూరు క్రీడాకారిణి పద్మజ బ్యాటింగ్ (39 పరుగులు), బౌలింగ్లో (3 వికెట్లు) రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరచడంతో చిత్తూరు కర్నూలు జట్టుపై (విజేడీ పద్ధతి) 40 పరుగులతో విజయం సాధించింది ఆర్డీటీ క్రీడామైదానంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్లో చిత్తూరు కర్నూలు మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చిత్తూరు ఇన్నింగ్స్ ప్రారంభంలో వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు మ్యాచ్ ను 24 ఓవర్లకు కుదించారు. చిత్తూరు 24 ఓవర్లలో 114/4 పరుగులు తీశారు చిత్తూరు బ్యాటర్లు పద్మజ 39, శుభశ్రీ 22, హంస 19 పరుగులు తీశారు, కర్నూలు బౌలర్లు ప్రవల్లిక రెడ్డి 2, శ్రీనవ్య, పౌజియా ఒక్కొక వికెట్ తీసుకున్నారు. 115 పరుగుల విజయలక్ష్యాని కర్నూలు చేదించలేకపోయింది 24 ఓవర్లలో 86/8 మాత్రమే చేసి ఓటమి పాలయ్యారు. శ్రీనవ్య 19, సహస్ర 11, కుశల్యా బాయ్ 11 పరుగులు తీశారు చిత్తూరు బౌలర్లు పద్మజ 3, విష్ణుప్రియ 2, తబస్సుమ్, ప్రణీత యాదవ్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా పద్మజ నిలిచింది. ఈ మ్యాచ్ లను అంధ్ర మహిళ క్రికెట్ మాజీ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి, రాష్ట్ర సెలెక్టర్ ధనలక్ష్మి, జోన్ సెలెక్టర్లు రాధిక, వేదవల్లి, నాగమణి, అనూష, హరీష్, మ్యాచ్‌లను పర్యవేక్షించారు

**రేపటి మ్యాచ్ ల వివరాలు**
ఆగస్టు-18: కర్నూలు వర్సెస్ కడప (అనంతపురం క్రికెట్ గ్రౌండ్)
ఆగస్టు-18 :చిత్తూరు వర్సెస్ నెల్లూరు (రాయలసీమ క్రికెట్ గ్రౌండ్)

## సెప్టెంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 17:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం,సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 5వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750/- చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు ) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 2వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 4వ తేదీన అంకురార్పణ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 5వ తేదీ అభిషేకానంతర దర్శనం, లక్ష్మీ పూజ సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 5, 6, 7వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

సెప్టెంబరు 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబరు 2వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

## నేను మొదటి నుంచి బాలక్రిష్ణ, ఎన్టీఆర్ అభిమానిని

నన్ను దెబ్బతీయాలని జూనియర్ ఎన్టీఆర్ ను లాగారు
దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశా.. తొందరలోనే నిజాలు బయటకొస్తాయి



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 17:** నాపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న కుట్రలో భాగంగానే ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆడియో కాల్స్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టతనిచ్చారు. జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తున్నట్టుగా వచ్చిన ఆడియోలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఒక వీడియో రిలీజ్ చేశారు. వార్-2 విడుదల సమయంలో నేను ఒక అభిమానితో మాట్లాడినట్టుగా ఆడియో క్రియేట్ చేశారన్నారు. ఇందులో తాను జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తున్నట్టుగా చిత్రీకరించారన్నారు. ఈ ఆడియోను స్పష్టంగా వింటే ఎవరికైనా ఇందులో కొందరి కుట్ర దాగి ఉందన్న విషయం తెలుస్తుందన్నారు. వాస్తవంగా తాను మొదటి నుంచి నందమూరి అభిమానినన్నారు. బాలక్రిష్ణ, ఎన్టీఆర్ సినిమాలు ఎప్పుడు వచ్చినా తానే ముందు ఉండేవాడినన్నారు. అలాంటి వ్యక్తి గురించి తానెందుకు ఇలా మాట్లాడుతానన్నారు. తనకు టికెట్ వచ్చిన రోజు నుంచి నాపై కుట్రలు చేస్తూనే ఉన్నారన్నారు. గత 15రోజులుగా ఇవి మరింత తీవ్రం చేశారన్నారు. కొందరు వ్యక్తులు నన్ను దెబ్బతీయాలనే ఈ ఆడియోలు తీసుకొచ్చారన్నారు. సినిమా రిలీజ్ అయిన నాలుగైదు రోజుల తర్వాత ఎలా వచ్చాయన్నారు. అందుకే దీనిపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశానని.. త్వరలోనే వారు నిజాలు నిగ్గు తేలుస్తారన్నారు. తాను ఎన్టీఆర్ పై ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోయినా.. నా పై జరుగుతున్న కుట్రల్లో ఆయన అభిమానుల మనసు గాయపడిందని.. అందుకే వారికి క్షమాపణ చెబుతున్నట్టుగా తెలిపారు. తాను ఎప్పటికీ నందమూరి, నారా అభిమానినని... వారు కుటుంబాలకు జీవితాంతం విధేయుడిగా ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మోకాళ్ల శస్త్రచికిత్సలు.

మంత్రి సత్యకుమార్ యాదవ్

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నుండి మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 25 మంది రోగులను బెంగళూరులోని వైదేహి ఆసుపత్రికి పంపే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రోగులకు శస్త్రచికిత్స ఖర్చులు సహా అన్ని వైద్య సదుపాయాలను సంస్కృతి సేవా సమితి ట్రస్ట్ భరిస్తుందని వెల్లడించారు. సేవ చేయడం ద్వారానే మనిషి జీవితానికి నిజమైన సార్ధకత లభిస్తుంది అని తెలిపారు. అవసరమైన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ప్రయత్నం ఒక కొత్త ఆశను కలిగిస్తుందని, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైదేహి ఆసుపత్రి డాక్టర్లు సంజయ్, పవన్, లోకేష్ భరణి, సుంకేష్, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పోతుకుంట రాజు, ఓట్ల నరేంద్ర, భక్తవత్సలం, డోలా రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

